పోలీస్ అధికారులకు సీపీ అభినందనలు

ఏసీపీ జితేందర్‌రెడ్డి, అదనపు డీసీపీ సంజీవ్‌కు సర్టిఫికెట్లు అందజేస్తున్న సీపీ

సుబేదారి, జనవరి 9: ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన బ్యాడ్మింటన్ డబుల్స్ ఫైనల్స్ 55 ఏళ్ల విభాగంలో వరంగల్ పోలీసు కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ఎం.జితేందర్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ పి.సంజీవ్ రన్నరప్‌గా నిలిచారు. దీంతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అభినందించారు. మంగళవారం పోలీస్ కమిషనరేట్‌లో ఏసీపీ జితేందర్‌రెడ్డి, అదనపు డీసీపీ సంజీవ్‌కు సీపీ సర్టిఫికెట్స్ అందజేశారు.

రిలే దీక్షలకు ఎమ్మెల్యే నాయిని సంఘీ భావం

కాజీపేట, జనవరి 9 : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే జంక్షన్ ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. దీక్షలో కూర్చున్న కార్మికులకు పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ రైల్వేలో కార్మికులకు పాత పెన్షన్ విధానం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామన్నారు. రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కొత్త మురళీకృష్ణ, కేంద్ర కమిటీ సభ్యుడు చింత మురళి, సాధినేని వెంకట్‌నారాయణ, ఐఎన్‌టీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ పాక రాజ్‌కుమార్, అభిలాష్, ముస్తాక్ హుస్సేన్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ పాల్గొన్నారు.

కేజీబీవీలో నైట్ వాచ్ ఉమెన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

గీసుగొండ, జనవరి 9 : మండలంలోని వంచనగిరి కేజీబీవీలో నైట్‌వాచ్ ఉమెన్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రత్యేకాధికారి హిమబిందు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మహిళలు ఈనెల 11న సాయంత్రం 4గంటల్లోగా వంచనగిరి కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పదో తరగతి పాసై, నివాస సర్టిఫికెట్, వయస్సు 18 నుంచి 45 ఏండ్లలోపు ఉండాలని, దరఖాస్తుతో ఆధార్ కార్డు, ఫొటోను జతపరచాలని తెలిపారు.

వేయిస్తంభాల గుడిలో రుద్రేశ్వర కల్యాణోత్సవం

కల్యాణోత్సవంలో పాల్గొన్న అశోక్ బైదిక్, నారాయణశర్మ త్రివేది

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో రుద్రేశ్వరీ, రుద్రేశ్వరస్వామివార్ల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో భారతదేశంలోనే అత్యంత ప్రాచీన పుణ్యక్షేత్రం ద్వాదశ జ్యోతిర్లింగమైన వారణాసి కాశీక్షేత్రం ట్రస్ట్ చైర్మన్ అశోక్ బైదిక్, నారాయణశర్మ రుద్రేశ్వరుడికి రుద్రాభిషేకం నిర్వర్తించిన అనంతరం రుద్రేశ్వరీ, రుద్రేశ్వరుల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో కె.వెంకటయ్య, ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, ప్రణవ్, కాశీలింగాచారి పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి దీక్షాపరులకు మైనార్టీల భిక్ష

భోజనం వడ్డిస్తున్న మైనార్టీ అధ్యక్షుడు ఖాజా

ఆత్మకూరు, జనవరి 9 : మండల కేంద్రంలో మంగళవారం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో వేంకటేశ్వర స్వామి మాలధారణ దీక్షాపరులకు మండల మైనార్టీ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఖాజా దంపతులు భిక్షను వడ్డించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సీఐ రవిరాజు, భక్తులు పాల్గొన్నారు.

నిట్ ఉద్యోగులకు వైద్యశిబిరం

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : హైదరాబాద్ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వరంగల్ నిట్‌లో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్థోపెడిషియన్ హరీశ్, కార్డియాలజిస్ట్ సుధాకర్‌రెడ్డి పాల్గొని 150 మందికిపైగా ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరాన్ని నిర్వహించినందుకు నిట్ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ ఉమామహేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌స్టిట్యూట్ హెల్త్‌సెంటర్ ఇన్‌చార్జ్ ప్రొఫెసర్ నర్సయ్య, జీ రాధారుక్మిణి, చింతల కార్తీక్, ప్రదీప్ దొడ్డా, అంచూరి కార్తీక్, మెడికల్ ఆఫీసర్లు కే అనితాకుమారి సమన్వయం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559
NTK-317355

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

VEHICLES FOR SALE

★TS22G 3110 JOHN DEERE 5075 E HARVESTER Madapu Kumara Swamy 2020, గమనిక: ప్రకటన లేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తింపును. Auction Date: 13-01-2024, Veune: SHRIRAM AUTOMALL INDIA LTD., Cont: Shriram Finanace Limited, D.No. 24-7-29, 1st Floor, Fathima Complex, Kazipet. 9989809938, 9989313186.
NTW-00

CHANGE OF NAME

I, OGGULA BHADRAIAH (New Name), previously called BHARDRAIAH OGGULA (Old Name), and R/o. H.No. 25-11-329/1, Kazipet Village & Mandal, Hanumakonda Dist. - 506003, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME

★I, RAHEEM UNNISA BEGUM R/o. 11-23-1073, Lal Bahadur Nagar, Warangal, TS. Changed my Minor Son name from MOHAMMED ABDUL TALHA RAYYAN to MOHAMMED ABDUL TALHA KHAN
NT-319322

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మేడారం జాతర సమీక్షలో కలెక్టర్లు

జాతర సమీక్షలో పాల్గొన్న కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య

హనుమకొండ, జనవరి 9: మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరపై హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్‌డీలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పీ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సమీక్షలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తా పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాగా, సమీక్షలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల నమోదు పరిశీలన

ఖిలావరంగల్, జనవరి 8 : వర్ధన్నపేట మున్సిపాలిటీకి సంబంధించిన ప్రజాపాలన దరఖాస్తులను బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్‌లో చేస్తున్నారు. ఈ నమోదు ప్రక్రియను వరంగల్ రీజినల్ డైరెక్టర్ సయ్యద్ మసూద్ మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఈ జోనా, ఎంఈవో రంగయ్య తదితరులు ఉన్నారు.

కటాక్షపురం పెద్ద చెరువు మరమ్మతులు ప్రారంభం

ఆత్మకూరు, జనవరి 9: మండలంలోని కటాక్షపురం పెద్ద చెరువు కింద పెద్ద కాలువ, షెట్టర్లను ఎంపీపీ మార్క సుమలత మంగళవారం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. రైతుల ట్రాక్టర్లు వెళ్లడానికి రూ.29లక్షలతో చెరువు కట్ట నుంచి జాతీయ రహదారి వరకు మట్టిదారి పనులు చేస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు. డీఈ వేణుగోపాల్, ఏఈ జ్యోతిరాణి, సర్పంచ్ రబీయాబీ హుస్సేన్, ఉపసర్పంచ్ లావణ్య పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో ఐదుగురు డిబార్

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో మంగళవారం జరిగిన డిగ్రీ 1, 3, 5వ సెమిస్టర్ పరీక్షల్లో ఐదుగురు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారిణి డాక్టర్ ఎం.తిరుమలాదేవి తెలిపారు. ఇందులో ఖమ్మం నుంచి ఇద్దరు, వరంగల్ నుంచి ముగ్గురు విద్యార్థులు ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

సంగెం, జనవరి 9 : మండలంలోని తిమ్మాపురానికి చెందిన మున్నూరు కాపు కులస్తుడు మేడిది రవీందర్ ఇటీవల మృతిచెందగా మంగళవారం గ్రామ మున్నూరుకాపు పరపతి సంఘం అధ్యక్షుడు గన్ను సంపత్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అనిల్, బుక్క మల్లయ్య, రామయ్య, చంద్రయ్య, వెంకటయ్య, మేడిది సదానందం, రాజేశ్, సంపత్, వెంకటేశ్వర్లు, రాజేందర్, రాజు, కిరణ్ పాల్గొన్నారు.

విధుల్లో చేరిన డీటీ

నర్సంపేటరూరల్, జనవరి 9 : నర్సంపేట డిప్యూటీ తహసీల్దార్‌గా కన్నె రాజ్‌కుమార్ మంగళవారం విధుల్లో చేరారు. ఇక్కడ పని చేసిన ఉమా రాణి గీసుగొండకు బదిలీపై వెళ్లారు. ఖిలావరంగల్ నుంచి రాజ్‌కుమార్ బదిలీపై వచ్చారు.

సప్తధామంలో ముగ్గుల పోటీలు

పోచమ్మమైదాన్, జనవరి 9: సంక్రాంతి సంబురాల్లో భాగంగా ములుగురోడ్డులోని సప్తధామంలో ఈ నెల 14న ఉదయం 9 గంటలకు బోగి మంటలు, ముగ్గుల పోటీలు, సంప్రదాయ దుస్తుల ధారణ పోటీలు నిర్వహించనున్నట్లు శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ తెలిపారు. ఉత్తమంగా ఎంపికైన వారికి బహుమతులు అందజేస్తామని, వివరాలకు 9848423133లో సంప్రదించాలని కోరారు.

ముగిసిన జాతీయ సదస్సు

నయీంనగర్, జనవరి 9 : వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో 'రోల్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్ ప్రమోటింగ్ ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ఇన్ ఇండియా' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు. మంగళవారం ముగింపు సమావేశానికి కేయూ కామర్స్ విభాగం బీవోఎస్ రాజేందర్, ఐడీ కాలేజీ ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. రజిత, సుహాసిని, రామకృష్ణారెడ్డి, పార్వతి, భాస్కర్, శిరీష, సురేశ్, హేమలత పాల్గొన్నారు.

కేయూ హాస్టల్స్ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : కేయూ హాస్టల్స్ నూతన డైరెక్టర్‌గా ప్రభుత్వపాలన, మానవవనరుల విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సంచాలకులు ప్రొఫెసర్ వెంకయ్య నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడాకారిణికి ఆర్థికసాయం

నయీంనగర్, జనవరి 9 : గురుగోవింద్ లక్నోలో జరిగిన ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ అథ్లెటిక్స్‌లో జాతీయస్థాయిలో 4వ స్థానంలో నిలిచిన కేయూ విద్యార్థిని ఎం.సుమలతకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జరుపల చందులాల్, శ్రీదేవి, కనకయ్య, శ్రీనివాస్ అభినందించారు.

ఎంపీ టికెట్ ఇవ్వాలని వినతి

హనుమకొండ చౌరస్తా, జనవరి 9: వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ కోరారు. ఈమేరకు టీపీసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపదాస్ మున్షీని కలిసి వినతిపత్రం అందజేశారు.

డబుల్ బెడ్‌రూమ్‌ల ఇండ్లకు కరెంట్ కట్

- వరికోల్‌లో నిలిపివేసిన విద్యుత్ అధికారులు
- మూడు రోజులుగా చీకట్లలోనే లబ్ధిదారులు

వరికోల్‌లో కరెంట్ కట్ చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

నడికూడ, జనవరి 9 : మండలంలోని వరికోల్‌లో డబుల్ బెడ్‌రూమ్‌ల ఇండ్లకు విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ కట్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి స్వగ్రామమైన వరికోల్‌లో పేదల కోసం 115 ఇండ్లను నిర్మించారు. గ్రామ పంచాయతీ తీర్మానం మేరకు లబ్ధిదారులను ఎంపిక చేయగా గత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మంజూరు చేశారు. దీంతో లబ్ధిదారులు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో నివసిస్తున్నారు. కాగా, ఈ ఇండ్లలో మూడు రోజులుగా అధికారులు కరెంట్ సరఫరా నిలిపివేయగా లబ్ధిదారులు చీకట్లో ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత కరెంట్ మాటేమో కానీ ఉన్న కరెంటు తీసేసిందని వాపోతున్నారు. నడికూడ ఏఈ విశ్వప్రసాద్‌ను వివరణ కోరగా, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కరెంట్ మీటర్లు పెట్టుకోవాలని ఆయా కుటుంబాలకు కొన్ని నెలల క్రితమే చెప్పినా వినలేదని, వందకు పైగా ఇండ్లకు ఉచితంగా సరఫరా చేయడంతో లోడ్ పడుతున్నందున పైఅధికారుల ఆదేశాలతో నిలిపివేసినట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు రెవెన్యూ అధికారులు మంజూరు పత్రాలు అందజేయాల్సి ఉందని పేర్కొన్నారు. కాగా, బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఈ విషయంపై విద్యుత్ అధికారులతో జరిగే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారని సర్పంచ్ సాధు నిర్మల సమ్మిరెడ్డి తెలిపారు.

మిర్చికి రూ.25 వేల ధర ప్రకటించాలి

- వెంటనే మార్కెట్‌లో దోపిడీని అరికట్టాలి
- మిర్చి పంటకు జెండా పాట పెట్టాలి
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్

రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న నాయకులు

కాశీబుగ్గ, జనవరి 9: మిర్చికి క్వింటాల్‌కు రూ. 25 వేల మద్దతు ధర ప్రకటించి, మార్కెట్‌లో దోపిడీని అరికట్టి రైతులను ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్ డిమాండ్ చేశారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేశ్‌తోపాటు గోనె కుమారస్వామి, ఎండీ ఇస్మాయిల్, కుసుంబ బాబురావు మిర్చి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన ఎనుమాములలో అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా మిర్చికి ధర లేకపోవడం అన్యాయమన్నారు. కనీసం మార్కెట్‌లో ప్రకటించిన జెండా పాట ప్రకారమైనా రైతుల నుంచి మిర్చి కొనుగోలు చేయకపోవడం దోపిడీకి నిదర్శనం ధ్వజమెత్తారు. జెండా పాటకు, అమలయ్యే ధరకు క్వింటాల్‌కు రూ.8 వేలు తేడా ఉందన్నారు. ఎకరం భూమిలో మిర్చి పంట పండించేందుకు రైతుకు 1.50 లక్షల పెట్టుబడి అవుతుందని, దిగుబడి మాత్రం ఐదు నుంచి పది క్వింటాళ్లే వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతూ అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూడకుండా మార్కెట్‌లో దోపిడీని అరికట్టి మిర్చికి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఐతం నగేశ్, పరిమళ గోవర్ధన్‌రాజు, శ్రీనివాస్, జక్కా అశోక్, అన్నెబోయిన ప్రేమలత, రవి, వీరన్న, బాబు, కుమారస్వామి పాల్గొన్నారు.

పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలి : డీఎంహెచ్‌వో

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ

గిర్మాజీపేట, జనవరి 9: జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) ద్వారా వైద్యాధికారులు, సిబ్బంది సంయుక్తంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చదివే పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకటరమణ ఆదేశించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో డీఈవో డీ వాసంతితో కలిసి అనీమియా ముక్తి భారత్ సమన్వయ సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో 8 నుంచి 12వ తరగతి పిల్లలందరికీ అనీమియా ముక్త భారత్ కార్యక్రమాల ద్వారా రక్తహీనత నిర్మూలన కోసం వీక్లీ ఐరన్ ఫోలిక్ టాబ్లెట్ పంపిణీ చేస్తారని తెలిపారు. రక్తహీనతకు సంబంధించిన హెచ్‌బీ డిజిటల్ మీటర్ ద్వారా పిల్లలందరికీ పరీక్షలు నిర్వహించే వైద్య సిబ్బందికి ఉపాధ్యాయులు సహకరిస్తారని డీఈవో వాసంతి చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశ్, వైద్యాధికారులు, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న జేడీఏ ఉషాదయాళ్

వేరుశనగ మినీ కిట్ క్షేత్ర సందర్శన

సంగెం, జనవరి 9 : జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద మండలంలోని రాచంద్రాపురంలో రైతులకు విత్తన మినీ కిట్స్ పంపిణీ చేయగా సాగుచేసిన వేరుశనగ పంటను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి డీ ఉషాదయాళ్ సందర్శించారు. వేరుశనగ ఆకు ముడత పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఎస్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ పీ సారంగం, ఏఈవో సాగర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏసీపీ డేవిడ్‌రాజ్

మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

హనుమకొండ, జనవరి 9 : స్వచ్ఛంద సంస్థలు మానవ అక్రమ రవాణా, బాండెడ్ లేబర్ వ్యవస్థను నిర్మూలించాలని కాజీపేట పోలీస్ ఏసీపీ డేవిడ్‌రాజ్ అన్నారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సుబేదారిలోని అశుంత భవన్‌లో సిస్టర్ రెజీనా చిన్నప్ప అధ్యక్షతన స్వచ్ఛంద సంస్థలకు ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏసీపీ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, బాండెడ్ లేబర్ నిర్మూలనకు ప్రభుత్వశాఖలతోపాటు స్వచ్ఛంద సంస్థలు పనిచేయాలని కోరారు. మద్రాస్ హైకోర్టు న్యాయవాది రాజ్‌కుమార్ మాట్లాడారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ మిషన్ బెంగళూరు జోబి, వరంగల్, మహబూబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్‌లు అనిల్ చందర్‌రావు, నాగవాణి, హనుమకొండ డీసీపీవో సంతోష్, ఏహెచ్‌టీయూ సీఐ వెంకట్రామ్, ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ఎర్ర శ్రీకాంత్, ప్రోగ్రాం అధికారి బత్తుల కరుణ, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, చైల్డ్‌లైన్, సీడబ్ల్యూసీ సుధాకర్, దామోదర్ పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పెంపు

గిర్మాజీపేట, జనవరి 9: బీసీ, ఎస్టీ, ఎస్సీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి(ఆంగ్ల మాధ్యమం)లో ప్రవేశాలకు దరఖాస్తుల గడువును ఈ నెల 20 వరకు పెంచినట్లు మహాత్మా జ్యోతిబా ఫూలే రీజినల్ కోఆర్డినేటర్ ఆర్ మనోహర్‌రెడ్డి తెలిపారు. అలాగే, 2024-25కు 6, 7, 8వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాని సూచించారు.

'కేయూలో క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు అనుమతివ్వాలి'

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : కేయూలో యువజన క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించేందుకు అనుమతివ్వాలని రిజిస్ట్రార్‌కు ఏబీవీపీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. సంఘం కేయూ అధ్యక్షుడు కొక్కుల ప్రశాంత్ మాట్లాడుతూ వివేకానంద జయంతి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని కేయూ ఏబీవీపీ, సామ జగన్మోహన్ మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 19 నుంచి 29 వరకు క్రీడాప్రాంగణం, ఇండోర్ స్టేడియంలో కాకతీయ హెరిటేజ్ 2024 పేరిట క్రీడలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. బొండ్ల శ్రావణ్‌కుమార్, లక్ష్మణ్, ప్రణయ్, అజయ్, ప్రమోద్ యాకూబ్, రాము, ఫణీంద్ర, రమేశ్, రఘురాం పాల్గొన్నారు.

నేషనల్ క్యాంపులో ఎన్ఎస్ఎస్ వలంటీర్ ప్రతిభ

హనుమకొండ, జనవరి 9: నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంప్‌లో ఆర్ట్స్ కళాశాల విద్యార్థి విఘ్నేశ్ ప్రతిభ చూపాడు. ఈ క్యాంపును హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో పది రోజులు నిర్వహించారు. క్యాంపులో ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విఘ్నేశ్ బహుమతి అందుకున్నాడు. మంగళవారం ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య, వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జరుపల చందులాల్, శ్రీదేవి, కనకయ్య, శ్రీనివాస్ అభినందించారు.

అద్దె బస్సు డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఫైవ్‌మెన్ కమిటీ

హనుమకొండ చౌరస్తా, జనవరి 9 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం మహిళలకు ఉచిత ప్రయాణంతో డ్రైవర్లు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని, వేతనాన్ని సవరించాలని వినతిపత్రం ఇచ్చిన నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి ఫైవ్‌మెన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు అద్దెబస్సు ఓనర్ల యూనియన్ రీజినల్ అధ్యక్షుడు మారిపెల్లి రామిరెడ్డి తెలిపారు. ఆర్.రాంబాబు (హనుమకొండ డిపో), ఎన్.నారాయణరెడ్డి (వరంగల్-2 డిపో), బి.రాజలింగారెడ్డి (వరంగల్-1డిపో), కె.సదానందం (పీఎం ఆర్), టి.శ్రీనివాస్‌రెడ్డి (చెన్నూరు శ్రీను)ని నియమించినట్లు వివరించారు. ఈనెల 11న హనుమకొండలోని ఏకశిలపార్కు వద్ద ఉదయం 11 గంటలకు అద్దె బస్సు డ్రైవర్స్ సమస్యల పరిష్కారానికి సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

నర్సంపేట : కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న దొంతి

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నర్సంపేట/నెక్కొండ, జనవరి 9: పట్టణంలోని సిటిజన్ ఫంక్షన్ హాల్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్లు, మున్సిపల్ కౌన్సిలర్లు వేముల సాంబయ్యగౌడ్, రాజేందర్, పార్వతమ్మ, పాల్గొన్నారు. అలాగే, నెక్కొండ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రూ.85,09,860 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 85 మంది లబ్ధిదారులకు దొంతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహ